క్లుప్తంగా

యువత సమస్యలు పరిష్కరించాలి

చిత్తూరు కార్పొరేషన్: ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా యువత, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ మొదలియార్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానజగదీష్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువతపోరును జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా నిరుద్యోగులకు నెలకు నిరుద్యోగభృతి కింద రూ.3 వేలు ఇవ్వాలన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలన్నారు. పరిశ్రమలను స్థాపించి స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా హీరో విజయ్ జన్మదిన వేడుకలు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): తమిళ నటుడు విజయ్ జన్మదిన వేడుకలను ఆదివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. పలు ఆశ్రమాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పురుషోత్తం, కిరణ్, శరత్‌బాబు, మనోజ్, అర్జున్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధునికి విరాళాలు



కాణిపాకం: కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అన్నదాన, గోసంరక్షణ ట్రస్టుకు ఆదివారం ఇద్దరు దాతలు నగదు విరాళం చేశారు. తిరుపతికి చెందిన మురుగన్ బోర్‌వెల్స్ బోస్ నాయుడు గోసంరక్షణకు రూ.లక్ష, నిత్య అన్నదాన ట్రస్టుకు రూ.50వేలు విరాళం ఇచ్చారు. నెల్లూరు జిల్లాకు చెందిన దాత సుశీల నిత్య అన్నదాన ట్రస్టుకు రూ.ఒక లక్ష విరాళంగా సమర్పించారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి ప్రత్యేక స్వామి దర్శనం కల్పించి ప్రసాదం అందజేశారు.



విరాళం అందజేస్తున్న దాతలు

పలమనేరు బాలాజీకి సడ్లపల్లి సాహితీ పురస్కారం

పలమనేరు: స్థానిక కవి, విమర్శకుడు పలమనేరు బాలాజీ రాసిన ఏకలవ్య కాలనీ కథా సంపుటికి సడ్లపల్లి సాహిత్య పురస్కారం వరించింది. హిందూపురానికి చెందిన సడ్లపల్లి సాహిత్య సంస్థ నిర్వాహకులు సడ్లపల్లి చిదంబర రెడ్డి చేతుల మీదుగా ఆదివారం అక్కడి తపన సాహిత్య వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పలమనేరు బాలాజి ఈ పురస్కారాన్ని స్వీకరించారు. పలువురు కవులు, రచయితలు మాట్లాడారు. ఎరుకల జీవితాలు, వారి గుండె చప్పుళ్లను, కన్నీటిని, ఆత్మ గౌరవ పోరాటాలను ఏకలవ్య కాలనీలో కళ్లకు కట్టినట్టు ప్రపంచానికి చూపించారని కితాబిచ్చారు. ఎరుకల జీవితాలను ఇతివృత్తంగా తీసుకుని సృజించిన ఘనత బాలాజీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో శశికళ, శాంతినారాయణ, స్వర్ణకిశోరి, ఈశ్వర్‌రెడ్డి, ప్రగతి, చాంద్‌బాషా, కైమలి, గండికోట వారిజ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన దుర్యోధన వధ

గంగాధరనెల్లూరు: మండలంలోని బాలగంగనపల్లి గ్రామంలో ఆదివారం దుర్యోధన వధ కార్యక్రమం వైభవంగా జరిగింది. 18 రోజులుగా గ్రామస్తులు, నిర్వాహకుల ఆధ్వర్యంలో జరుగుతున్న మహాభారత మహోత్సవ కార్యక్రమంలో చివరి రోజైన దుర్యోధన వధ కార్యక్రమం అందరినీ అలరించింది. భీమ దుర్యోధన పాత్రల యుద్ధ సన్నివేశంలో పాత్రదారులు కన్నులకు కట్టినట్టుగా నటించారు. ఆలయ ధర్మకర్త రవిరెడ్డి, ఉభయదారులుగా వేణుగోపాల్‌రెడ్డి, జానకిరామరెడ్డి వ్యవహరించారు. సోమశేఖర్ ఆచారి, దాము ఆచారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హేమకుమార్ రాజు, వేణురెడ్డి, నీరజాక్షులురెడ్డి, సోమశేఖర్ ఆచారి పర్యవేక్షించారు.

మామిడికి కూటమి ఉరి



కోయకుండా చెట్లలోనే వదిలేసిన మామిడికాయలు



మార్కెట్‌లో నిల్వ ఉన్న బెంగళూర మామిడి

- పంటను అమ్ముకోవడానికి రైతుల అవస్థలు
- అధికార పార్టీ సిఫార్సులకే టోకెన్లు
- 24న వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ధర్నా

బంగారుపాళెం: ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం మామిడి రైతులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తోతాపురి(బెంగళూర) మామిడి పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మార్కెట్ యార్డుల్లోని వ్యాపారులు, జూస్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు సైతం కొనుగోలు చేయడంలేదు. దీంతో కూటమి ప్రభుత్వం చేతులెత్తేసింది. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే తోతాపురి మామిడి కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశాలను సైతం పాటించడం లేదని స్పష్టమవుతోంది. తోతాపురి టన్ను రూ.8 వేలకు కొనుగోలు చేస్తే, రూ.4 ప్రోత్సాహక నిధితో కలిపి టన్ను రూ.12 వేలుగా ప్రభుత్వం ధరను నిర్ణయించింది. ఈ మేరకు జీఓను సైతం విడుదల చేసింది. అయితే ఆచరణలో పూర్తిగా విఫలమైంది. జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు రూ.4కు మించి కొనుగోలు చేయడంలేదు. రైతులు కొనుగోళ్లకు టోకెన్లు తీసుకోవాలని ప్రకటించాయి. ఫ్యాక్టరీలు జారీ చేసే టోకెన్లు పొందేందుకు రైతులు పడిగాపులు పడుతున్నారు. టోకెన్ల జారీలోనూ రాజకీయ జోక్యంతో రైతులకు అరకొరగా జారీ చేసి, మిగిలినవి కూటమి నాయకులు సిఫారసు చేసినవారికే అందజేస్తున్నారు. స్థానిక మామిడి మార్కెట్‌లో వ్యాపారులు, ర్యాంప్ నిర్వాహకులు శుక్రవారం వరకు కిలో రూ.3 కొనుగోలు చేశారు. శనివారం నుంచి 50 పైసలు తగ్గించి కిలో రూ 2.50 కొనుగోలు చేస్తుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు రోజు రోజూకూ మామిడి ధరలు పతనం కావడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగుకు పెట్టిన ఖర్చులు సైతం వచ్చే పరిస్థితులు కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తోటల్లో కాయలు కోయకుండా చెట్లలోనే వదిలిపెట్టారు.

రైతులకు నష్టం కలగకుండా చూస్తామన్నారు

మామిడి రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రకటించారు. ఈ నెల 19వ తేదీ బంగారుపాళెం మామిడి మార్కెట్ ఆవరణలో మామిడి మండీ యజమానులు, ర్యాంప్ నిర్వాహకులు, రైతులతో మామిడి మద్దతు ధరపై సమావేశాన్ని నిర్వహించారు. తోతాపురి(బెంగళూర)మామిడి కాయలను చివర కేజీ వరకు కొనుగోలు చేస్తామన్నారు. దీనిపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అయినా మామిడి ధరలు దిగజారిపోతుండడంతో రైతులకు ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు.

ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

ప్రభుత్వం ప్రకటించిన విధంగా మామిడికి మద్దతు ధర కచ్చితంగా అమలు చేసి చిత్తశుద్ధితో ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు విధిగా రూ.8కి బెంగళూర మామిడిని కొలుగోలు చేయడంతోపాటు ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రోత్సాహక నిధి నుంచి రూ.4 విధిగా చెల్లించాలని కోరుతున్నారు.

మద్దతు ధరపై 24న బంగారుపాళెంలో ధర్నా

కష్టాల్లో ఉన్న మామిడి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా బంగారుపాళెం మామిడి మార్కెట్ యార్డు వద్ద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తైన ప్రజలకు జరిగిన మేలేంటని ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు అండగా నిలుస్తామని అధికారంలోని వచ్చిన కూటమి ప్రభుత్వం రైతుల నడ్డి విరిచేలా వ్యవహరిస్తోందన్నారు. రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రైతుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా నిలుస్తోందన్నారు. ఈ నెల 24న మామిడికి మద్దతు ధరపై చేపట్టిన మహా ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గంలోని రైతులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మామిడి రైతులకు మద్దతుగా రేపు మహాధర్నా

యాదమరి: మామిడి పంటకు గిట్టుబాటు ధర అందించడంలో విఫలమైన కూటమి ప్రభుత్వ తీరుపై మామిడి రైతులకు మద్దతుగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బంగారుపాళెం మార్కెట్ యార్డులో మహా ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి, ఎంపీపీ సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డా.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ మహా ధర్నాకు రైతులు తరలిరావాలని కోరారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఐరాల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ లోకేశ్వరి తెలిపారు. కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. మండల ప్రజలు తమ సమస్యలు అర్జీల రూపంలో అందజేసి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని సూచించారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ కమిటీల నియామకం

తవణంపల్లె: వైఎస్సార్‌సీపీ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

యూత్ వింగ్ – కె.అభిషేక్ రెడ్డి
మహిళా విభాగం – ఎ.రాజేశ్వరమ్మ
రైతు విభాగం – వి.గుణశేఖర్ రెడ్డి
ఎస్టీ సెల్ – బిఎస్ఎల్ బాలాజి
స్టూడెంట్ విభాగం – కె.గణపతి
మైనారిటీ సెల్ – ఎస్.ఖాదర్‌సాహెబ్(పండుసాహెబ్)
పంచాయతీ రాజ్ – సి.హరిబాబు
వైఎస్సార్‌టీయూసీ – ఎ.హరిప్రసాద్‌రెడ్డి
లీగల్ సెల్ – ఎస్. నిరంజన్ రెడ్డి
కల్చరల్ విభాగం – ఎం.గిరిప్రసాద్ రెడ్డి
సోషల్ మీడియా – ఎ.మోహన్‌బాబు
ఐటీ విభాగం – బి.కె.సందీప్‌కుమార్(దీపు)
వైద్య విభాగం – ఎం.జగదీష్
ఇంటెలెక్చువల్ ఫోరం – కె.ఎల్. హరిప్రసాద్ రెడ్డి
బూత్ కమిటీ – వై.వి.రమణారెడ్డి
ప్రచార విభాగం – పి.సతీష్
ఆర్‌టీఐ – కె.ప్రకాష్‌రెడ్డి
గ్రీవెన్స్ సెల్ – ఎం.భానుప్రకాష్‌రెడ్డి
దివ్యాంగులు – ఎస్.నటరాజ
వాణిజ్య విభాగం– సి.సుకేష్

బీసీ విభాగ కమిటీ నియామకం

వైఎస్సార్‌సీపీ మండల బీసీ విభాగ కమిటీ అధ్యక్షులుగా ఎస్.పూర్ణచంద్ర, ఉపాధ్యక్షులుగా జి. హేమచంద్ర, వి.బాలాజి, జనరల్ సెక్రటరీలుగా ఎస్.రాధ, వి.విజయకుమార్, పి.గీతా, ఎస్.మాధవయ్య, సెక్రటరీలుగా వి.ఎస్.యుగంధర్, ఎస్.కుమార్, ఎం.రామస్వామి, రామమూర్తి, వి.హేమచంద్ర, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి.కుమారి, సి.హరి, జి.గోపి, ఎస్.గణేష్, కె.ఉదయ్, సురేష్, కె.సురేష్, ఎం.గుర్రప్ప, బి.శరవణ, ఎం.కార్తీక్, కె.బాలకృష్ణ, ఎస్.విజయకుమార్, జె.చంద్రశేఖర్, ఎ.కమలాపతి, మల్లికను నియమించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎస్సీ విభాగం కమిటీ

ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కె.రజనీకాంత్, ఉపాధ్యక్షులుగా టి.మధుబాబు, ఆర్.ప్రభు, జనరల్ సెక్రటరీలుగా టి.రూపావంత్, ఎం.గిరి, ఎం.మహేష్, యు.భద్రి, సెక్రటరీలుగా ఎం.హరి, పి.సందీప్‌కుమార్, ఎస్.ప్రదీప్, వి.సురేష్‌బాబు, సి.గోవిందరాజులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా టి.వరుణ్, కె.దండయ్య, టి.చిన్నరాయుడు, ఎస్.పుష్పరాజ్, ఎం.నవీన్, ఎస్.సుకుమార్, ఎం.కాశీనాథన్(బాబు), ఎం.మహేష్, ఎస్.హరి, వి.తమిళరాసన్, ఎస్.రమేష్‌బాబు, ఎస్.వినాయక, జి.మహేష్, వి.దామోదరం, ఆర్.మనోజ్, పి.హరిబాబు నియమితులయ్యారు.

వలంటీర్ల విభాగం కమిటీ

వలంటీర్ల విభాగం కమిటీ అధ్యక్షులుగా వి.అశోక్, ఉపాధ్యక్షులుగా ఎం.వంశీకృష్ణ, ఎస్.సురేష్, జనరల్ సెక్రటరీలుగా సి.లవకుమార్, జి.గుణశేఖర్, పి.నరేష్‌కుమార్, ఎం.కరుణాకర్, సెక్రటరీలుగా ఎం.కిషోర్, పి.మహేష్ బాబు, జి.కమల్‌నాథ్, ధర్మమూర్తి, ఎ. నవీన్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి.నరేష్, టి.రాంబాబు, డి.మస్తా, గౌతమ్, ఢిల్లీప్రసాద్, కిరణ్‌కుమార్, లవకుమార్, నవీన్‌కుమార్, ఎ.దుర్గాప్రసాద్, అభిషేక్ రెడ్డి, భరకతుల్లా, దిలీప్‌రెడ్డి, శోభన్, నవీన్‌కుమార్, హేమంత్‌రెడ్డిని నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

పూతలపట్టు(కాణిపాకం): మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వేము అటానమస్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. ఆ కళాశాలలో ఆదివారం సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో మూడవ సంవత్సరం విద్యార్థులకు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ప్లాంటేషన్, బొటానికల్ సర్వే, బ్లడ్ గ్రూప్, బ్లడ్ లెవెల్ అనే అంశంపై అవగాహన కల్పించారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజ సేవను అలవర్చుకోవాలని తెలిపారు. పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటడం బాధ్యతగా భావించాలన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే మొక్కలు సమృద్ధిగా పెంచాలని చెప్పారు. ప్రతి విద్యార్థి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మెంబర్స్ సోనీ యాదవ్, మౌనిక, చందు ప్రియ, సౌజన్యతోపాటు ప్రిన్సిపల్ నవీన్, హెచ్‌ఓడీ నిరూపమా, గైడ్ శైలజ పాల్గొన్నారు.

పల్లె ప్రగతిపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం



ఎంపీపీ సురేష్ బాబు

యాదమరి: దేశానికి పట్టుకొమ్మలు అయిన పల్లెల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఎంపీపీ సురేష్ బాబు విమర్శించారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయినా కూడా ఇంతవరకూ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించకపోవడం దారుణమన్నారు. మండలంలో ఏ గ్రామంలో చూసినా పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు పలు అభివృద్ధి పనులు చేయాలన్నా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్నారు. తమ సొంత నిధులు వెచ్చించి అయినా అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తున్న వారిని కొందరు కూటమి నేతలు అడ్డుకుని వేధింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. తద్వారా అభివృద్ధి కుంటుపడుతోందని విమర్శించారు. కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసినా, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రతిపక్షానికి చెందిన వారే అధికంగా ఉండడంత ఈ కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామాల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు రోగాల బారిన పడి అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులను గ్రామాల అభివృద్ధికి కేటాయించక తమ సొంత పథకాల అమలుకు వినియోగించడం సమంజసం కాదని చెప్పారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ రవీంద్రబాబు, మాజీ జెడ్పీటీసీ కోనాపల్లి మనోహర్, పాచిగుంట పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ద్రౌపదీ కల్యాణం



ద్రౌపది అమ్మవారి కల్యాణోత్సవం జరిపిస్తున్న పండితులు

పూతలపట్టు(యాదమరి): మండల పరిధిలోని పోటుకనుమ గ్రామంలో మహాభారత ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం నిర్వహించిన ద్రౌపది అమ్మవారి కల్యాణోత్సవం కనులపండువలా సాగింది. పాండవులు, ద్రౌపదీ అమ్మవారి మూల విరాట్లకు పండితులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి పరిణయోత్సవానికి ముస్తాబు చేశారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ వేద పండితులు కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి శ్రీ వేంకటేశ్వర నాటక కళామండలి కిరణ్ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన వీధి నాటకం ఆకట్టుకుంది.

పేద విద్యార్థులకు ప్రోత్సాహకాలే బలం

పలమనేరు: చదువుల్లో రాణిస్తున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహాలే పెద్ద బలమని పలమనేరు సీఐ నరసింహరాజు అన్నారు. పట్టణంలోని ప్రాఫిట్ షూ కంపెనీ ఏటా పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇచ్చే ప్రోత్సాహకాలను ఆదివారం అందచేసింది. మాడి గురుకుల పాఠశాలకు చెందిన సుమశ్రీతోపాటు పలువురికీ ప్రశంసాపత్రాలు, షీల్డులను సీఐ చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు కంపెనీలు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లోకేష్ రెడ్డి, ఏరియా మేనేజర్ మనోహర్, స్థానిక మేనేజర్ సుబ్రమణ్యం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈ ఏడాది ఒకే ఒక్క సిలిండర్‌కే నగదు..

గుడిపాల: అధికారం కోసం కూటమి ప్రభుత్వం ప్రజలకు అలవి కాని హామీలు ఇచ్చింది. అందులో మహిళలను ప్రభావితం చేసింది ప్రతి ఏడాదికి మూడు సిలిండర్లు పథకం. కానీ ఇప్పుడు ఏడాదికి ఒకే ఒక్క సిలిండర్.. అదీ కొందరికి మాత్రమే అనే పరిస్థితి వచ్చింది. 2024–25లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎన్నికల్లో చెప్పిన విధంగా ఉచిత గ్యాస్ పథకం కింద మూడు సిలిండర్లు ఇవ్వాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు ఒక్క సిలిండర్‌కు మాత్రమే నగదు జమ చేసిందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు సిలిండర్లకు ఎగనామం పెట్టారని లబ్ధిదారులు వాపోతున్నారు. విద్యుత్‌బిల్లు ఎక్కువగా ఉందని, కొందరికి ఇంట్లో అంగన్‌వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్త ఉన్నారని ఇలా అనేక కారణాలతో లబ్ధిదారులకు అందించాల్సిన రాయితీని ప్రభుత్వం ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తోంది. దీంతో చంద్రబాబు హామీలన్నీ ఉత్తుత్తివేనన్న చర్చ మళ్లీ ప్రజల్లో మొదలైంది.



మౌలిక వసతులు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

చిత్తూరు కార్పొరేషన్: మంగసముద్రం హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. ఆ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పైకాలనీ, కింద కాలనీలకు పొట్టి శ్రీరాములు కాలనీగా నామకరణం చేయాలన్నారు. గత 42 ఏళ్లుగా ఈ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు లేవన్నారు. ఇళ్ల పక్కనే మురుగునీరు ప్రవహిస్తోందన్నారు. దుర్వాసన, దోమలతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా ఉందని చెప్పారు. లెనిన్‌నగర్, హౌసింగ్ కాలనీల్లో పూర్తిగా మురుగు చేరిన ప్రాంతం అధ్వానంగా తయారైందని పేర్కొన్నారు. రోడ్లు లేకపోవడంతో వర్షపు నీరు ఒకచోట చేరి దోమల ఆవాసంగా మారిందని తెలిపారు. సమస్యలపై ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని నాయకులు మణి, రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్ర, లతారెడ్డి, సుజాత, హేమలత, చిట్టిబాబు పాల్గొన్నారు.



పూడిక తీయక..

చిత్తూరు నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రి కూతవేటు దూరంలో ఉన్న ప్రాంతం. ఇక్కడ కాలువలు నిర్మించకపోవడంతో 20 కుటుంబాల మురుగునీరు నివాసాల ముందు పెద్ద గుంటగా మారింది. సకాలంలో పూడికలు తీయకపోవడంతో గుంతలోని నీరు సంబంధిత ఇళ్లలోకి వెనక్కి వస్తోంది. దీనిపై గత 15 రోజులుగా సచివాలయం, మున్సిపల్ కార్యాలయాలకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. ఎలాగూ కాలువను నిర్మించడం చేతకాలేదని, కనీసం పూడిక తీసి గుంతను లోతు చేస్తే సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభిస్తుందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే దుర్వాసనభరితంగా మారిందని, విషజర్వాలు ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– చిత్తూరు కార్పొరేషన్